విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రైతులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : లఖింపూర్ ఖేరిలో రైతులపై కాల్పులు జరిపి వాహనాలతో తొక్కించి చంపిన వారిని కఠినంగా శిక్షించాలని, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో రైతు సంఘాల సమన్వయ సమితి - ట్రేడ్ యూనియన్ జేసీసీ పిలుపు మేరకు బ్లాక్ డే, నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అజయ్ మిశ్రా కుమారుడి కారు దాడిలో అమరులైన రైతులకు ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ గుండా చర్యలకు బలైన లవ్ ప్రీత్ సింగ్, గుర్విందర్ సింగ్, దల్జీత్ సింగ్, నఛట్టార్ సింగ్, జర్నలిస్ట్ రమణ కశ్యప్ మృతికి కారకులను కేంద్రం మంత్రివర్గంలో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రాత పూర్వక హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, మల్లుపెద్ది అజయ్, మేకా సతీష్, మట్టా కోటేశ్వరరావు లతోపాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-పెడన : రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం లఖింపూర్ ఘటన జరిగి సంవత్సరం పూర్తయిన సందర్భంగా దోషులను శిక్షించాలని ఘటనకు బాధ్యులైన కేంద్ర మంత్రిని సస్పెండ్ చేయాలని, దేశ వ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పెడన తహశీల్దార్ కార్యాలయం దగ్గరలో నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని అన్నారు. సీఐటీయూ నాయకులు పంచల నరసింహారావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మిక చట్టాలను మార్పు చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రైతు సంఘం నాయకులు తుమ్మా. కొండయ్య, వరుదు. దుర్గారావు, మోగంటి ప్రసాద్, నేతాజీ తిరుమలరావు, కే నాగేశ్వరరావు, నల్ల వెంకన్న, వాసా గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు

6న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) అద్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 6వ తేదీన, ఉదయం 9.00 గంటలకు పెడన నియోజకవర్గం బంటుమిల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలుసం "జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా లోఎల్రక్టానిక్స్, హెటురో లాబ్స్, గోల్డ్ ప్రిన్స్ జ్యువల్ ఇండస్ట్రీ, వివిఎస్ఆర్ జ్యువలరీ మాన్యుఫ్యాక్చరర్స్, ముత్తూట్ ఫైనాన్స్, హెచ్డి బి ఎఫ్ ఎస్ ,ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, అపోలో ఫార్మసీ, అశోక్ లీలాండ్, నవత ట్రాన్స్పోర్ట్, ఫ్లిప్కార్ట్ వంటి 11 ప్రముఖ కంపెనీలు వారు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఆసక్తి గల అర్హతలు గల అభ్యర్థులు ముందుగా డబ్ల్యు . డబ్ల్యు. డబ్ల్యు. ఏపీ ఎస్ ఎస్ డి సి. ఇన్ వెబ్సైట్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు మెగా జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో ఈనెల ఆరవ తేదీన శుక్రవారం ఉదయం 9.00 గంటలకు బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రావాలని మరిన్ని వివరాలకు 94404 44033, 9966489796, 99088 33350 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

సభలు సమావేశాలకు అనుమతులు లేవు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలో పోలీసు యాక్ట 30 ప్రకారం అక్టోబర్ 31 వరకు ఎలాంటి సభలు సమావేశాలు ధర్నాలు ర్యాలీలకు అనుమతులు లేవని డీఎస్పీ శ్రీకాంత్ ఆదేశాలు జారీ చేశారని ఎవ్వరైనా అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కిషోర్ కుమార్ తెలిపారు.

పవన్‌కాల్యాణ్‌ను కలిసిన రావి

విశాలాంధ్ర-గుడివాడ : జనసేన అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్‌తో సోమవారం రాత్రి భేటీ అయిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు. సోమవారం రాత్రి మచిలీపట్నంలో జనసేన అధినేత పవన్‌కాల్యాణ్‌తో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బేటి అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కాల్యాణ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులు నుండి కూడా ప్రతి నాయకుడి కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. ఎటువంటి భేదాభిప్రాయాలకు తావు ఇవ్వద్దని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఇన్చార్జిలు కూర్చుని ఆ విషయాన్ని మరల పునరావతం కాకుండా చూసుకోవాలన్నారు. కొడాలి నానిని ఓడించి ఇంటికి పంపే వరకు జనసేన, టిడిపి కలసి అవిశ్రాంతంగా పోరాడాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు 24మంది ఎంపిక

విశాలాంధ్ర -పమిడిముక్కల: జిల్లా హాకీ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో ఆడుటకు 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కేశవ నారాయణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అండర్ 14 బాలికలు టి.సుప్రియ వి. జ్ఞాన సిరి వి. కీర్తన బి. కీర్తన జి. శ్రీ లక్ష్మి ప్రియ సి.హెచ్.వి. లక్ష్మి పి.రక్షిత, అండర్17 బాలికల కె. హేమ శ్రీ యం. ప్రిస్కిల్లా జె.అరుణ జె. కావ్య నాగ ప్రసన్న ఇ. శ్రీవల్లి అండర్ 14 బాలురు డి. దుర్గారావు కె.ఆకాష్ ఎ. జోగేంద్ర యం. వీరేంద్ర ప్రసాద్ డి. హర్షవర్ధన్ డి.జితేంద్ర అండర్17 బాలురు బి. శివ సతీష్ బాబు కె.అభిలాష్ కె.నాగ విజయ్ జి.ఎల్.వీరబాబు యం.సాయి మనోహర్ లు ఎంపికైనట్లు వీరు తిరుపతి లో జరుగు రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో ఆడాలని వ్యాయామ ఉపాధ్యాయుల ఇ.వి.నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ దుర్గా భవాని ఎన్.అరుణ శ్రీ కుమార్ రామకృష్ణ రామాంజనేయులు సురేష్ ఉషా సమంత కనకమహ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వారాహి యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో పాల్గొని వారాహి సభను జయప్రదం చేయాలని పెడన టిడిపి నాయకులు రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మరియు ఇతర నాయకులను జనసేన నాయకులు ఎస్.వి.బాబు, ముదినేని రామకృష్ణ మట్టా శివపావని తదితరులు మంగళవారం కలిసి ఆహ్వానించారు.రెండు పార్టీల కలయిక భవిష్యత్ తరాల అభివృద్ధికి నాంది కావాలని ఇరువురు పార్టీ నాయకులు ఆకాంక్షించారు.ప్రస్తుత వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి మరియు వైసీపీ నేతలు అక్రమార్జన వలన రాష్ట్రం అంధకారంలోకి నెట్టబడిందని అభిప్రాయపడ్డారు.పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్ కోన భూషయ్య,మట్టా నాని, కమ్మగంటి వెంకటేశ్వరరావు వెలికట్ల ప్రసాదు, పరసా జితేంద్ర తదితరులున్నారు.

అజయ్‌మిశ్రాను బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : నిరసన తెలుపుతున్న రైతులను కావాలని కారుతో తొక్కించి చంపిన కేంద్రమంత్రి కుమారుడిని కఠినంగా శిక్షించి, తక్షణమే కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రాను భర్తరఫ్ చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా బ్లాక్‌డేగా పాటిస్తూ ఏఐటీయూసీ, రైతు సంఘంలో ఆధ్వర్యంలో కార్మికులతో కలసి నిరసన తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో మంగళవారం ముఠావర్కర్స్‌తో కలసి రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గురు రైతులను యాక్సిడెంట్ చేయించిన అజయ్‌మిశ్రాను వెంటనే పదవి నుండి తొలగించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. నల్లచట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ దేశ రాజధానిలో జరిగిన రైతుల పోరాటాన్ని అణిచి వేయాలని అనాడు కేంద్రమంత్రి కుమారుడు రైతులపై అమానుషంగా కారుతో ఢీకొనడం దారుణమని అన్నారు. నేటి వరకు చనిపోయిన కుటుంబాలను ఆదుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మెరుగుమాల విజయ్, కార్మిక నాయకులు పద్మారావు, దుంపలస్వామి, బి.శ్రీనివాసరావు, గౌరిపర్తి దుర్గారావు, గౌరినాయుడు, రాంబాబు, భీమయ్య, నక్క అప్పలరాజు, అక్కినేని కృష్ణ, వై అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సజ్జల వెంటనే క్షమాపణ చెప్పాలి : తాతయ్య

కమూనిస్టులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి భేషరత్‌గా వెంటనే క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్లస్టాండు సమీపంలోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబుతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయం అయిందన్నారు. స్మార్టు మీటర్ల పేరుతో మరో మోసానికి తేర తీసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.9 వేల కోట్లు అప్పులు తీసుకున్నట్లు, ప్రభుత్వం లెక్కల ప్రకారం రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు అవుతుందని ప్రకటించారని అన్నారు. అయితే మిగిలిన రూ.6.50 లక్షల కోట్లు ఏమైనట్లని తెలపాలన్నారు. నేడు రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పోలీసుల వ్యవస్థలతో కార్మికులపై, ప్రతిపక్షనేతలపై అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. పోలీసు, సీఐడీ సంస్థలతో తమకు ఇష్టంలేని వారిపై కక్షతో లేనిపోని కేసులను తీసుకువచ్చి భయభ్రాంతులను చేస్తుందన్నారు. ఇసుకను దోచుకుంటూ, మద్యం, గంజాయితో యువత భవిష్యత్‌ను నాశనం చేస్తుందన్నారు. వామపక్షాల నాయకులను లేనిపోని మాటలతో కించపరుస్తున్న సజ్జల వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో జగన్ సర్కార్‌పై ప్రత్యక్ష పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందాలి : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల వద్దకే వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన "జగనన్న ఆరోగ్య సురక్ష" పథకం ప్రతి ఒక్క పేదవాడికి అందాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వెంట్ర ప్రగడ గ్రామంలో గడప,గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసిన బ్రోచర్లను అందించడం ప్రారంభించి 200 రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యేను పూలమాల, శాలవాలతో సత్కరించి కేకును ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేయించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ బ్రోచర్లను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రైవేటీకరణ మానుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, కార్మిక కర్షక వ్యతిరేకవిధానాలను విరమించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మానుకోవాలని ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, బహుదేశ కార్మిక పోరాటాలకు సంఘీభావంగా కార్మిక, కర్షక ఐక్యవేదిక కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం నవకళ సెంటర్లో మంగళవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ పోరాటాలకి గుర్తిస్తూ ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతాంగాన్ని నిర్వీర్యం చేసే నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, 2021 అక్టోబర్ 3న ఉత్తరప్రదేశ్లో లక్కింపూర్ఖేరిలో రైతుల అత్యాకాండలో ప్రధాన కుట్రదారుడైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను పదవి నుండి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ కృష్ణా జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మనువాద, మతోన్మాద బీజేపీ ప్రభుత్వం నుంచి భారత రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానం నుండి కాపాడుకొనుటకు మరో స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాలని, కార్మిక, కర్షక,ప్రజల ఐక్యత పోరాటాలతో సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటి పులి లక్ష్మణరావు, తురక లక్ష్మయ్య, కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్, ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు వెంకట్రామయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణజిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి యూనియన్ మచిలీపట్నండివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్, టీ చంద్రపాల్ , బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఏ.ఏడుకొండలు, యోనస్, ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ ధనుంజయరావు, పి నాగయ్య అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు టీ. సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నదని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల్లో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహణ - తీసుకున్న చర్యలు, ఫారం-6, 7, 8 పెండెన్సీ , ఎనామలీస్ వెరిఫికేషన్, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల జనరేషన్, తొలగించిన ఓట్ల రివెరిఫికేషన్, అనర్హ ఓటర్ల వెరిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధుల ఫిర్యాదులు వాటిపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పురోగతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో జరుగుతున్న ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం సంబంధించి ఇంటింటి వెరిఫికేషన్ పూర్తయిందన్నారు. ఓటర్ల జాబితాల ఇంటింటి వెరిఫికేషన్ లో ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి, అట్టి వారి నుండి ఫారం- 6 సేకరించి ఓటరుగా నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు, మరణించిన ఓటర్ల ను తొలగించుటకు నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫారం 6, ఫారం-7, ఫారం-8 ప్రస్తుత పరిష్కార స్థితి వివరించారు. ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణ కార్యక్రమంలో అనర్హత ఓటర్ల వెరిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న పరిష్కార చర్యలు గురించి కలెక్టర్ వివరించారు. ముడ వి సి రాజ్యలక్ష్మి (పెడన నియోజకవర్గ ఇఆర్వో) కలెక్టర్ తో పాటు పాల్గొనగా, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓ లు, ఏ ఈ ఆర్ వో లు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

నల్లచట్టాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర -కూచిపూడి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన నిర్వహిస్తున్న రైతులను హతమార్చిన కేంద్రమంత్రి కుమారుడు ఆశీష్ మిశ్రాపై తగుచర్యలు చేపట్టి శిక్షించి రైతులకు న్యాయం చేయలని సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కూచిపూడి పెదపూడి సెంటర్లోని చలసాని కాంచన రావు సిపిఐ కార్యాలయంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఇలా ఉండగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ నాయకులను బయటకు రాకుండా హౌస్ అరెస్టు చేయటం దారుణమని ఆయన పేర్కొన్నారు. తనతోపాటుమొవ్వ మండలంలో నియోజకవర్గ అధ్యక్షులు కోదాటి నారాయణరావు, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోసూరు వెంకట అప్పారావు లకు స్థానిక పోలీసులు నోటీసులు జారీ చేసి బయటకు రాకుండా అడ్డుకోవడం పై ఆయన ఒకింతఅసహనం వ్యక్తం చేశారు. సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శులు బోరుకాటి నరసింహారాజు(కోసూరు), కొండా నాగేశ్వరరావు (కూచిపూడి) పాల్గొన్నారు.

రాజకీయ కుట్రలో భాగంగానే చంద్రబాబు అరెస్టు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21 వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం టిడిపి సాంస్కృతిక విభాగాం నాయకలు చేస్తున్న దీక్షలను ప్రారంభించిన రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు వ్యతిరేకంగా విదేశాల్లోని ప్రజలు సైతం నిరసనలు తెలుపుతున్నారని, ఆయన అరెస్టును జీర్ణించుకోలేక రాష్ట్రంలో దాదాపు 100 మంది పైగా చనిపోయారన్నారు. దీక్ష శిభిరానికి వచ్చిన మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగానే, చంద్రబాబుపై బురదచల్లే ప్రయత్నాన్ని అధికార పార్టీ చేస్తుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న టిడిపి అనుబంధం విభాగ కళాకారుల సంఘ నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, నాయకలు కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, బేల్లంకొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

21 వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం 21 వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. దీక్షలను జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ప్రారంభించి ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడార్ వంటి చంద్రబాబుపై అవినీతి మరకలు వేసే ప్రయత్నం హాస్యాస్పదం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాజీ జడ్.పి.టి.సి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు మండలి రాంమోహన్‌రావు, బచ్చు రఘునాథ్, మేగావత్తు గోపి, ఎడ్లంక గ్రామస్తులు దీక్షలో కూర్చున్నారు.

టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తెలుగు దేశం పార్టీ మండల కార్యాలయంలో మంగళవారం "బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దీనిలో15 మంది మహిళతో పాటు 50 మంది కి పైగానాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షాశబిరానికి పామర్రు నియోజకవర్గ ఇన్ చార్జ్ వర్ల కుమార్ రాజా విచ్చేసి సంఘీభావాన్ని తెలిపారు. ఈ శిబిరంలోపార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర, మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, మండల కార్యదర్శి వీరంకి తులసీ దాసు, సీనియర్ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వర రావు, శీలం బాబూరావు, దేవినేని రమేష్, మేకా చంటి, బోగాది నాగేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాస రావు, మండవ వెంకటేశ్వర రావు, పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

289 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణలో భాగంగా మొవ్వ మండలంలో తొలిరోజైన మంగళవారం అవురు పూడి ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో 289 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సచివాలయ పరిధిలో గల అవురుపూడి, పాలంకిపాడు గ్రామాలకు సంబంధించిన రోగులుకు ఏ విధమైన ఇబ్బందులు కలిగించకుండా నలుగురు డాక్టర్లు వేరువేరుగావివిధ పరీక్షలు నిర్వహించారు.

'ఎఫ్ ఏ-2' పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ వరకు మూడు రోజులు పాటునిర్వహించే 'ఎఫ్ ఏ-2'పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమైనాయి. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని71 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 5,656 మంది బాలబాలికలు ఒకటి నుంచి 10 వ తరగతివరకు పరీక్షలు రాస్తున్నట్లు మండల విద్యాశాఖఅధికారులు ఎన్ శివశంకరరావు1,కె శ్రీలక్ష్మి2 వివరించారు.

పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : పోషకాహార మహోత్సవంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీలలో పోషకాహార ప్రదర్శన ద్వారా గర్భవతులకు బాధితులకు ఈ ఆహార విలువలపై అవగాహన కల్పిస్తున్నారు.. దీనిలో భాగంగానే అవురుపూడిలో సచివాలయ పరిధిలోని మూడుఅంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార పదార్థాలతో తయారుచేసిన తినుబండారాల ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొవ్వ సెక్టార్ పర్యవేక్షకురాలు గర్భవతులకు బాలింతలకు తక్కువ ఖర్చుతో తయారయ్యే పోషక విలువలు కలిగిన పిండి వంటలపై అవగాహన కలిగించి ఇంటిలోనే తయారుచేసుకునే విధంగా చేతన్యపరిచారు. అదేవిధంగా ప్రోటీన్లు కలిగిన ఆకుకూరల ద్వారా లభించే పోషకాలపై కూడా సూచనలు ఇచ్చారు. మొవ్వ సిడిపిఓ పి భానుమతి సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగన్వాడివర్కర్లు మహాలక్ష్మి (పాలంకిపాడు), పుష్ప,, శిరీష (అవురుపూడి) పాల్గొన్నారు.

ఫీజు కట్టలేదని పరీక్షలు ఆపడం దారుణం : చిల్లర రాజేష్

విశాలాంధ్ర-గన్నవరం : ఫీజు కట్టలేదని పలువురు విద్యార్థులను పరీక్షలు రాయకుండా గన్నవరంలోని ఓ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఆపివేశారని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయగా ఈ సమస్యని స్థానిక ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి చిల్లరరాజేష్‌కు తెలిపారు. తక్షణమే స్పందించి స్థానిక స్కూల్ దగ్గరికి వచ్చి వివరణ అడగగా యాజమాన్యం ఎటువంటి స్పందన లేదని చిల్లర రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో కూర్చుని యాజమాన్యం మొండి వైఖరి అని నినాదాలు చేశారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఫీజు కట్టలేదని విద్యార్థిని పరీక్షలను నిలిపివేయడానికి యాజమాన్యానికి ఎటువంటి సంబంధం లేదని చిల్లర రాజేష్ తెలిపారు. ఫీజుకు విద్యార్థులు పరీక్షలకు ముడి పెట్టకూడదని డిమాండ్ చేశారు. కనీసం గంటన్నర వ్యవధి పూర్తయిన స్పందించని ప్రిన్సిపల్. రవీంద్ర భారతి స్కూల్ ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్ అన్నారు. పరీక్షలకు విద్యార్థుల ఫీజులకు ముడి పెట్టకూడదని విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్ డిమాండ్ చేశారు. లేనియెడల పరిస్థితులను ఉధృతం చేస్తామని విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ మెంబర్ సుబ్బారావు విద్యార్థి సంఘం నాయకులు కార్యకర్తలు విద్యార్థి పేరెంట్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

దోసపాడులో రిలే దీక్షను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదపారుపూడి : టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అరెస్టుకు నిరసనగా మండలంలోని దోసపాడు గ్రామంలో రిలే నిరాహార దీక్ష టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం జరుగుతున్నందున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సజ్జ శివకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నియంత పాలనను అంతమొందిద్దాం

విశాలాంధ్ర-విజయవాడ : రానున్న కాలంలో రాష్ట్రంలో నియంత పాలనను అంతమొందించాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలుగుదేశం 28వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డులోని తన కార్యాలయం వద్ద నేను సైతం బాబు కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని చంద్రబాబు అక్రమ అరెస్ట్ ఖండిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ కార్పొరేటర్ ఎర్రబోతురమణారావు.,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నేను సైతం బాబు కోసం అనే బోర్డు పై సంతకాల సేకరణ స్వీకరించారు. ముందుగా బోర్డుపై బోండా ఉమామహేశ్వరరావు, జి కోటేశ్వరరావు సంతకాల చేసి ప్రారంభించారు.

భగత్ సింగ్ పోరాట పటిమను యువత అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ : భగత్ సింగ్ పోరాట పటిమ, దేశభక్తిని యువత అలవర్చుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) సింగ్ నగర్ 58వ డివిజన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతిని పురస్కరించుకుని హెూచిమిన్ భవన్ వద్ద మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో 350 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు యువతను మోసం చేశాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటికీ ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఉన్న ఉద్యోగాలు కూడా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్దార్ భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం యువతకు జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాల భర్తీ చేస్తానని, నిరుద్యోగ భృతి కల్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాల భర్తీకి పూనుకోకపోవడం దుర్మార్గమన్నారు. అలాగే నిరుద్యోగ భృతి కనీసం జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే పులివెందులలోనైనా ఒక్కరికైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. అందుకే యువకులందరూ భగత్ సింగ్ స్ఫూర్తి తోటి యువతను మోసం చేసిన నరేంద్ర మోదీ , జగన్మోహన్ రెడ్డి విధానాల నిరసించి వాళని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కరరావు మాట్లాడుతూ యువతలో దేశభక్తిని నింపేందుకు భగత్ సింగ్ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు, ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు, నగర పార్టీ కార్యవర్గ సభ్యులు లింగా బత్తుల శివకుమార్, స్థానిక పార్టీ కార్యదర్శులు నత్త లక్ష్మీనారాయణ, ఎస్కే సుభాని, ఆదినారాయణ, స్థానిక సీపీఐ నాయకులు ఎం. గురునాథం, సీహెచ్ గురవయ్య, టి. బ్రహ్మాజీ,గౌస్, పి. నాగరాజు, సాయి, బి.కన్నమ్మ, ఎస్కే నాగూర్ బి పాల్గొన్నారు. ఏపీ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్ విద్యార్థులను ఉద్దేశించి గేయాలను ఆలపించి రంజింప చేశారు.

గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు

2030 నాటికి విద్యుత్ వాహనాలదే జోరు

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యుత్ వాహనాల వినియోగం వల్ల శబ్ద, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు, అతి తక్కువ ఖర్చుతో వాహనాలను వినియోగించుకోవచ్చని, ఈ వాహనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ఇందన పరిరక్షణ మిషన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో ఈ నెల 13వ తేది వరకు నిర్వహించే విద్యుత్ ద్విచక్ర వాహనాల ప్రదర్శనను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందన భద్రతను పెంచి శబ్ద, వాతావారణ కాలుష్యాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ వాహనాల వినియోగానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సులభ వాయిదాలపై వాహనాల కొనుగోలుకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలకు రూ.100కు ఒక లీటర్ పెట్రోల్‌తో కేవలం 45 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణిస్తే విద్యుత్ వాహనాలు రూ.25 ఖర్చుతో 100కిలో మీటర్లు ప్రయాణించవచ్చన్నారు. ఇందన ఖర్చులు భారంగా మారిన నేటి కాలంలో దిగువ మధ్య తరగతి ప్రజలు విద్యుత్ వాహనాలు వినియోగించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2030 నాటికి పెట్రోల్ వాహన వినియోగాన్ని తగ్గించి విద్యుత్ వాహనాలను వినియోగాన్ని పెంచాలన్న లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన రోజు జిల్లా అధికారులకు, ఉద్యోగులకు విద్యుత్ వాహనాలపై ప్రదర్శనావగాహన కల్పించి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచనున్నట్లు తెలిపారు. నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్ ఎస్.రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కోటి 30లక్షల వాహనాలునాల్లో అధికంగా ద్విచక్రవాహనలేనన్నారు. వీటి వల్ల లక్షల టన్నుల బొగ్గుపులుసు వాయువు ఉత్పత్తై వాతావరణంలో కలిసి పర్యావరణం దెబ్బతింటోందన్నారు. విద్యుత్ వాడకాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతాయని, విదేశీ మారకద్రవ్యం కూడా ఆదా అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ ఏఈ కే.శ్రీనివాసరావు, డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డా.వెలగ జోషి, పీడీ బుచ్చిరాజు, ధనలక్ష్మి బ్యాంక్ మేనేజర్ జీ.సురేఖ పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యరక్ష సురక్ష లక్ష్యం : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: గ్రామీణప్రాంత ప్రజలందరికీ నిపుణులైన వైద్యులచే సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని తిరువూరు శాసనసభ్యుడు అన్నారు. మండలంలోని చంద్రుపట్ల సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి పేదకు సంపూర్ణస్థాయిలో ఉచిత వైద్యసేవలందించాలనే ఉన్నత లక్ష్యంతో దీన్ని చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో చంద్రుపట్ల, చంద్రుపట్ల తండా గ్రామాల సర్పంచులు బి.బాలకొండయ్య, ధారావత్తు బోడి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, వైద్యాధికారి డా.విజయలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నందిగామ: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని పల్లగిరి, తుర్లపాడు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.నాణ్యమైన వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందాలన్న సంకల్పంతోనే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి వైద్యారోగ్య సిబ్బంది వెళ్లి ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి అవసరమైన వైద్య సేవలు అందించడం తో పాటు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా అందజేయడం జరుగుతుంది ఆయా కుటుంబాల్లోనే ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరీక్షించి సర్వే నిర్వహించి రోగులను గుర్తించి అవసరమైతే ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుంది ప్రజారోగ్యం విషయంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు. అనంతరం మహిళా, శిశు సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ..

జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పురపాలక సంఘంకార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్. జయరాం మెడికల్ ఆఫీసర్ మరియు సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బందితో చేపట్టబోవు "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమముపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం మరియు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంప్‌లో వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందిస్తారని వెల్లడించారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడం "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమము యొక్క ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమము లో మెడికల్ ఆఫీసర్ సత్యవతి మరియు సూపర్ వైజర్ ప్రసాద్ , కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడి మృతి

ఆస్పత్రి వద్ద మృతదేహంతో ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): కార్పొరేట్ ఆస్పత్రి వద్ద బాలుడి మృతదేహంతో మంగళవారం రాత్రి ధర్నా చేశారు. నూజివీడు అన్నవరం గ్రామానికి చెందిన వర్షన్(3) ఇంట్లో ఆడుకుంటూ కళ్లు తిరిగి పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు విజయవాడ మొగల్‌రాజ్‌పురం మైనేని రోడ్డులోని బ్లూమ్ చిల్డ్రన్ ఆస్పత్రికి గత నెల 23వతేదీ బాలుడిని జాయిన్ చేశారు. అక్కడి వైద్యులు వారం పాటు వైద్యం చేసి రూ.3లక్షలు బిల్లు వసూలు చేశారు. ఈనెల 30వతేదీన బాలుడికి స్వైన్ ఫ్లూ నిర్ధారణ కావడంతో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లానని కార్పొరేట్ వైద్యులు సూచించారు. అక్కడి నుంచి పాత ప్రభుత్వ ఆస్పత్రికిలో బాలుడు వైద్యం పొందుతూ మృతి చెందాడు. వారం రోజుల పాటు ప్రైవేట్ వైద్యులు నిర్లక్ష్యం చేశారని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. ఆస్పత్రి వద్ద బాలుడి మృతదేహంతో ధర్నా చేశారు.

అనుమానాస్పదంగా ఫాస్టర్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : విజయవాడ బీసెంట్ రోడ్డులోని శ్రీబాలాజీ లాడ్జీలో ఫాస్టర్ అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ ఘటన మంగళవారం విజయవాడ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూజిల్లా దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన దాడి శాంతరాజు ఫాస్టర్ పనిచేస్తున్నారు. ఇతను కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈనెల 2వతేదీన బీసెంట్‌రోడ్డులోని బాలాజీ లాడ్జీలో రూమ్ తీసుకుని ఉన్నారు. ఈనెల 3వ తేదీ సాయంత్రం నుంచి గదిలో నుంచి బయటకు రాకపోవడంతో లాడ్జీ సిబ్బంది అనుమానం వచ్చింది. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వచ్చి చూడగా ఫ్యానుకు ఉరేసుకుని వెళలాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవ్యశ్రీ హత్యకేసులో నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : గత నెల సెప్టెంబర్‌లో చిత్తూరు జిల్లాలోని పెనుమూరు మండలం తానా వెంకటపురం అనే గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థి మైనర్ బాలికను ముగ్గురుయువకులు బాలికపై అతికిరాతకంగా లైంగిక దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కోరుతూ రెడ్డిగూడెం హైస్కూలు వద్ద నుంచి స్థానిక పెట్రోల్ బంక్ వద్దకు సోమవారం రాత్రి జనసేన పార్టీ మరియు ప్రజా సంఘాలు కలసి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భవ్యశ్రీ హత్య కేసులో నిందితులను వెంటనే శిక్షించాలని, బాధితురాలి తల్లిదండ్రుకు న్యాయం చేయాలి అని నినాదాలు చేశారు. రెడ్డిగూడెం ప్రధాన కూడలి నందు జనసేనపార్టీ మండల అధ్యక్షులు సీహెచ్ కాంతారావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఇలాంటివి జరగడం కొత్తేమి కాదని ఎన్నిసార్లు దారుణాలు జరిగిన ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్లు ఉంటుందన్నారు. ఆ కుటుంబానికి రూ. 50లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీనాయకులు నమ్మిక శివనాగులు, మరియు సామాజీక నాయకులు శరణం శివారెడ్డి, తన్నీరుపద్మారావు, తన్నీరుమారేష్,కోలేటి వెంకయ్య, పాములపాటి సత్యనారాయణరెడ్డి, జనసేన నాయకులు , కార్యకర్తలు తోట క్రాంతిబాబు, రమేష్, సుభానీ, పి. రమేష్, రామకృష్ణ దావీదు, అంతన్ తదితరులు పాల్గొన్నారు.

31న జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారతీయ రైల్వే అనుబంధ సంస్థ అయిన భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు పేరుతో ఈనెల 31న సికింద్రాబాద్‌లో జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర పేరుతో ఒక టూరిస్ట్ రైలు బయలుదేరుతుందని మంగళవారం విజయవాడ ఐఆర్‌సిటిసి ఏరియా మేనేజర్ వి.వై.ప్రసాద్ తెలిపారు. ఈనెల 31న సికింద్రాబాద్‌లో బయలుదేరి విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడురు మీదుగా అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తంజావూరు వంటి పర్యాటక ప్రదేశాలను చూపిస్తారన్నారు. తిరిగి నవంబర్ 08న తిరిగి వస్తారు, మొత్తం 8 రాత్రులు, 9 రోజులు పగలు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్టీసి సౌకర్యాన్ని వినియోగించుకొవచ్చు అన్నారు. దారి పొడువునా యాత్ర విశేషాలను వివరించేందుకు పీఏ సిస్టమ్స్, సీసీటీవీ కెమెరాలు, కోచ్ సెక్యూరిటీ,రవాణా సదుపాయాలు కలవన్నారు.దక్షిణ భారత భోజనం సహా వివిధ రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.స్లీపర్ క్లాస్‌కు రూ.14,100,థర్డ్ ఏసీ రూ.21/500-,2వ తరగతి ఏసీ రూ.27/900గా నిర్ణయించామన్నారు. http://www.irctcto urism.com., 8287932312, 9281495848లో సంప్రదించాలని సూచించారు.

గోసవీడులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని గోసవీడు గ్రామంలో మంగళవారం గ్రామ సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. .ఈ ఆరోగ్య సురక్ష క్యాంప్ నకు గోసవీడు గ్రామ ప్రజలు 623 మంది హాజరై దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సీజనల్ వ్యాధులకు ఉచితంగా వైద్య సహాయం పొందారు . ఈ క్యాంపులో గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తిరువూరు వైద్య సిబ్బంది, పాల్గొని వివిధ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మాతా శిశు సంక్షేమ శాఖ వారు పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి. బాల కృష్ణా రెడ్డి, గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శృతి, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్, తిరువూరు పిల్లల వైద్యులు వాసవి, తిరువూరు ఆర్థోపెడిక్ వైద్యులు భాను తేజ సర్పంచ్ కందిమళ్ళ .పిచ్చయ్య, మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు బొమ్మా రెడ్డి .జయలక్ష్మి, గ్రామ నాయకులు తలపురెడ్డి .కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రూ.39.50 లక్షలతో అభివృద్ధిపనులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తూర్పు నియోజకవర్గంలో 3వ డివిజన్ గణేషనగర్ కాలనీలో రూ.39.50 లక్షల అభివృద్ధి పనులకు నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో గత పాలకులు నిర్లక్ష్యం చేసిన అనేక పనులను ఈ ప్రభుత్వం వచ్చిన మూడేళల్లో చేపట్టి నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అవినాష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యలు కల్పించుటలో వీఎంసీ కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించటంతో పాటు పార్కులను ఆధునీకరించట జరుగుతుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా డివిజన్‌లో పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు ఈ రోడ్ల అవసరం గురుంచి మా దృష్టికి తీసుకురాగా తక్షణమే కౌన్సిల్‌లో పెట్టి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. నగర ప్రజలందరూ కచ్చితంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కనెక్షన్స్ తీసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంకట సత్యనారాయణ, బీ.ప్రవలిక, వీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి 5 వేల 720 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ నిబందనలు ఉల్లంఘించిన పలువురిపై నేరం రుజువు కావటంతో మొబైల్ కోర్టు న్యాయమూర్తి వీ.విజయ్‌కుమార్‌రెడ్డి అపరాధ రుసుం విదిస్తూ తీర్పు చెప్పారు. నగరంలోని సర్కిల్-1 కార్యాలయంలో మంగళవారం మంగళవారం జరిగే మొబైల్ కోర్టును నిర్వహించారు. సర్కిల్-1 పరిధిలోని శానిటరీ ఇనస్పెక్టర్లు రోడ్లపై చెత్త వేసేవారిని, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టేవారు, రోడ్ల పైన పెంపుడు జంతువుల్ని ఉంచేవారు, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహింస్తున్న వారిపై కేసులు నమోదు చేసి వారిని మొబైల్ కోర్టులో హాజరు పర్చారు. ఆయ కేసులను విచారించిన న్యాయమూర్తి రూ.5,720 అపరాద రుసుం విదించారు. మరోసారి నిబందనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-1, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు వైద్య సేవలు : సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రభుత్వం ప్రజల చెంతకు వైద్య సేవలు తీసుకెళ్తుందని ఇందులో భాగంగా ఊరూరా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తారని ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామం లోని 3వ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను. మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీదైన వైద్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఉచితంగా అందజేస్తున్నారని అన్నారు.ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారని నేడు ఆయన తనయుడు మరొక అడుగు ముందుకు వేస్తూ ప్రజల దగ్గరికి వైద్య సేవలను తీసుకువెళ్లారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 45 రోజులు ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు.బీపీ,షుగర్, కిడ్నీ,రక్త తదితర పరీక్షలు ఉచితంగా చేయడమేకాక అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ క్యాంపు నందు 60 రకాల వైద్య పరీక్షలు, 130 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు.కావున ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జడ్పిటిసి వూట్ల నాగమణి,మండల పార్టీ అధ్యక్షులు కనకపుడి భాస్కరరావు,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, మైనింగ్,పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు,చేని కుమారి, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్,వైస్ ఎంపీపీలు గుంటుపల్లి వాసు,కనగాల శ్రీనివాస్, తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో ప్రసాద్, ఏసీడీపీ నాగమణి, వైద్యాధికారులు.ఏ ఎన్ ఎం లు.అంగన్వాడీ టీచర్స్, వచ్చిన రోగులకు ఉ చితమందులు అందజేశారు.ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపై ఎన్ఐఏ దాడులు దుర్మార్గం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ప్రజాస్వామ్యవాదులు పౌరహక్కుల సంఘాల నాయకులను ఇళ్లపై గాంధీ జయంతి రోజున గాడ్సే వారసులు రాష్ట్రయ స్వయంసేవక్ సంఘ్ కనుసన్నల్లో నడిసే బిజెపి జేబు సంస్థ గా మారిన జాతీయ దర్యాప్తు సంస్థ దాడులు నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉపా రద్దు పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ చిలకా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టపరమైన నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిన ఇళ్లలో తనిఖీలు చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా మధ్యవర్తి సమక్షంలో కాకుండా వారికి సంబంధించిన వ్యక్తులతో మధ్యవర్తి సంతకాలు చేయించుకుని తనిఖీలలో నాటు తుపాకీ బుల్లెట్లు నగదు దొరికినట్లు ప్రెస్ నోట్ విడుదల చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. ముంచింగి పట్టు కేసు ఏడాది గడిచినా పౌరహక్కుల సంఘాల నాయకులపై మావోయి రిక్రూట్మెంట్ చేస్తున్నారని ఆరోపణలతో తనిఖీలు చేస్తూ వేధిస్తున్నారన్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ కేసులకు వ్యతిరేకంగా వాదిస్తున్న న్యాయవాదులపై కూడా ఈ తరహా దాడులు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలో భాజపా రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న వారిపై జాతీయ దర్యాప్తు సంస్థతో ఈ తరహా దాడులు చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందటానికి కుట్రలు చేస్తున్నారని అరోపించారు.చట్ట ఉల్లంఘనలకు పాల్పడుతూ తనిఖీలు చేసే వారిపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఓపిడిఆర్ జాతీయ అధ్యక్షులు సి.భాస్కర్‌రావు మాట్లాడుతూ సెర్చ సమయంలో రామకృష్ణ ఇంట్లో లేరని అయినా సోదాలు చేసి ఇంటికి సీల్ వేశారన్నారు. ఇది ఎన్ఐఎ పాల్పడుతున్న అరాచకం అన్నారు.

ఉపా కేసులలో ముద్దాయిలు తరపున వాదిస్తున్న న్యాయవాదుల ఇళ్ళపై కుడా ఈ దాడులు చేస్తున్నారన్నారు, ఇవి చట్టవ్యతిరేకమైనవి, న్యాయసుత్రాలకు వ్యతిరేకం అన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా ఎన్ఐఎ జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిం చాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు కె.పొలారి,కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ,ప్రగతిశీల కార్మిక సమాఖ్య కార్యదర్శి బి.కొండారెడ్డి,విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, ప్రజాకళామండలి నాయకులు ఉన్నం నాగేశ్వరరావు, పిఓఎమ్ నాయకులు వై.వెంకటేశ్వరరావు, పికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్,రాధ,తదితరులు పాల్గొన్నారు.

వి మాక్స్ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లలో డాటా షేరింగ్, నైట్ టైమ్ అన్‌లిమిటెడ్ డాటా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వి మాక్స్ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లలోకి రెండు ప్రత్యేకమైన ప్రతిపాదనలు, డాటా షేరింగ్, నైట్ టైమ్ అన్‌లిమిటెడ్ డాటాను వి ప్రవేశపెట్టింది. ఈ ఉత్పత్తి ఆవిష్కరణలతో, వి మాక్స్ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ కస్టమర్‌లు సినిమాలు చూడటానికి, వీడియోలను ప్రసారం చేయడానికి, సంగీతం వినడానికి, గేమ్‌లు ఆడటానికి, బ్రౌసింగ్ చేయడానికి, చాట్ చేయడానికి, పనిచేయడానికి లేదా అధ్యయనం చేయడానికి మరిన్ని డాటా ప్రయోజనాలను పొందుతారు. తమ వి మాక్స్ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్ వినియోగదారులకు మెరుగైన డాటా ప్రయోజనాలను అందిస్తూ, వి డాటా షేరింగ్ అనే కొత్త ప్రతిపాదనను ప్రవేశపెట్టింది, ఇక్కడ వినియోగదారులు ఎంచుకున్న ప్లాన్‌పై అదనంగా 10 జీబీ నుండి 25 జీబీ వరకు డాటా కోటాను పొందుతారు. ఈ ప్రతిపాదన కుటుంబ ప్లాన్‌లోని ప్రాథమిక, ద్వితీయ సభ్యులు అదనపు డాటా కోటాను కూడా పంచుకోవడానికి అనుమతిస్తుంది. వి మాక్స్ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లకు రాత్రిపూట అపరిమిత డాటా ప్రయోజనాలను కూడా అందించబడుతున్నాయి. అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు నిజంగా అపరిమిత డాటా అనుభవాన్ని ఇది అందిస్తోంది.

ఎంఐతో సియోమి ఇండియా దీపావళి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశంలో అత్యంత నమ్మకమైన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ సియోమి ఇండియా టెక్‌సేస్మార్ట్‌దిల్‌సేస్మార్ట్ థీమ్‌తో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ఎంఐతో దీపావళి" పండుగ ప్రచారం యొక్క తాజా ఎడిషన్‌ను ప్రకటించింది. ఈ సంవత్సరం ప్రచారం వినియోగదారులకు ఆశ్చర్యం, సృజనాత్మకత, మనస్సుతో తెలివైన ఎంపికలు చేయడంలో సహాయపడటానికి అచంచలమైన నిబద్ధతతో నిండిన మరపురాని వేడుకని హామీ ఇస్తుంది. సాంకేతిక ప్రపంచంలో అందుబాటులో ఉన్న అనేక ఎంపికల మధ్య, సియోమి ఈ దీపావళికి దిల్ సే స్మార్ట్ ఎంపిక చేయడానికి వినియోగదారులకు సహాయపడేందుకు కట్టుబడి ఉంది. ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో సియోమి బ్రాండ్ అంబాసిడర్లుగా దిశా పటానీ, పంకజ్ త్రిపాఠిలు వినియోగదారులకు మార్గనిర్దేశం చేయడానికి సియోమి స్మార్ట్ ఏంజెల్స్‌గా సిద్ధమయ్యారని సియోమి ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనూజ్ శర్మ తెలిపారు.

సరికొత్త ఫీచర్లు, పండుగ ధరలతో స్కోడా ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించి, ప్రజల ఆదరణ పొందిన స్కోడా ఆటో ఇండియా, పండుగ సీజన్ కోసం విస్తృతమైన పోర్ట్ ఫోలియో రూపంలో, ఆకర్షణీయమైన కొత్త ఫీచర్లతో సరికొత్త స్లావియా మ్యాట్ ఎడిషన్ ను అందిస్తుంది. ఈ సందర్భంగా పోర్ట్ ఫోలియోపై స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్ర్ సాల్క్ మాట్లాడుతూ.. సురక్షితమైన ఫ్యామిలీ కార్లు, కస్టమర్ కేంద్రీకృత సేవలను వినియోగదారుకు అందించేందుకు ఎల్లప్పుడూ తమ ప్రయత్నం జరుగుతూనే ఉంటుందని అన్నారు. ఈ పండుగ ఆఫర్‌లు, ఉత్పత్తులలో మెరుగుదలలు ఈ రంగాల్లో అందిస్తామని తెలిపారు. ఇవి వినియోగదారులకు అద్భుతమైన విలువను అందిస్తాయని అన్నారు.

గుడివాడలో హోండా రోడ్డు భద్రత అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సురక్షితమైన రైడింగ్ సంస్కృతిని పెంపొందించడానికి కొనసాగుతున్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, హోండా మోటర్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా తమ జాతీయ రహదారి భద్రత అవగాహన ప్రచారాన్ని గుడివాడ నగరానికి విస్తరించింది. హోండాకు రోడ్డు భద్రత అనేది ప్రపంచ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మూడు రోజులపాటు వీకేఆర్, వీఎస్బీ, ఏజీకే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, వీకేఆర్, వీఎస్బీ, ఏజీకే కాలేజ్ ఆఫ్ పాలిటెక్నిక్ అనే రెండు సంస్థలలో జరిగిన ఈ కార్యక్రమంలో సురక్షితమైన రైడింగ్ పద్ధతుల గురించి అవగాహన కల్పించేందుకు 2100 మంది కళాశాల విద్యార్థులు, సిబ్బందికి హెచ్ఎస్ఎంఐ చేరుకుంది. ప్రమాద రహిత భారతదేశాన్ని నిర్మించడంలో హోండా అత్యంత నిబద్ధతతో పనిచేస్తోందని హోండా మోటర్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ఐటీ, కార్పోరేట్ వ్యవహారాల హెచ్ఆర్, అడ్మిన్ సీనియర్ డైరెక్టర్ వినయ్ ధింగ్రా తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృతమైన రహదారి భద్రత అవగాహన ప్రచారాన్ని ప్రారంభించేందుకు హోండా ఈ కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు.

మిక్ కళాశాలలో కార్యశాల ప్రారంభం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కు మంగళవారం కార్యశాల ప్రారంభ మైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీ. వంశీ కిరణ్ తెలిపారు. కంప్యూటర్ విజన్, ఐ ఓ టి విత్ పైథాన్ ప్రోగ్రామింగ్ అను అంశంపై వారం రోజులు పాటు విద్యార్థులకు ఈ కార్యశాల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ శిక్షణను ఎస్ హెచ్ మరియు ఐ సొల్యూషన్స్ సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యశాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీ. వంశీ కిరణ్ ప్రారంభించగా ఎస్ హెచ్ మరియు ఐ సొల్యూషన్స్ డైరెక్టర్ ఎస్ ప్రదీప్ కుమార్ శిక్షణ బాధ్యతను చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల సీఈవో డి. పాండురంగారావు, కళాశాల మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్. పుల్లారావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

6న 'దివ్యాంగులు జగనన్నకు అండ దండ'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో మరోసారి సీఎంగా జగన్మోహన్ రెడ్డి రావాలని కోరుతూ ఈ నెల 6న ధర్నా చౌక్ లో దివ్యాంగుల సైతం జగనన్నకు అండ దండ కార్యక్రమం చేపడుతున్నట్లు దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ తెలిపారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అట్టడుగున ఉన్న వారికి సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన నవరత్న పథకాల ద్వారా పేదల ముఖంలో చిరునవ్వు తీసుకోచ్చారని అన్నారు.అలాగే వైసీపీ ప్రభుత్వం వచ్చాకా దివ్యంగులకు కొంత మేలు చేశారనీ ...మరికొంత మేలు చేయాల్సి ఉందనీ అన్నారు.2019 లో జగన్ ముఖ్యమంత్రి కావాలని అర గుండుతో రాష్ట్రమంతా తిరిగి ఆయన విజయానికి కృషి చేశామని అలానే మరోసారి సీఎం గా రావాలని కోరుతూ ఈ నెల 6 తారీఖు న ధర్నా చౌక్ లో దివ్యాంగుల సైతం జగనన్నకు అండ దండ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ నూర్ మహ్మద్,జి.సతీష్,ఐ.బేబి సరోజని,వి.అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి సినీ సంగీత నవరాత్రులు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : దసరా శరన్నవరాత్ర మహోత్సవముల సందర్భంగా నగరంలోని కళా సంస్థలు ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు హనుమంతరాయ గ్రంథాలయం హాలులో సినీ సంగీత నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు తెలుగు కళావాహిని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు తెలిపారు. ఆ మహోత్సవముల పది రోజులు సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు సినీ సంగీత విభావరులు జరుగుతాయని తెలిపారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆవిష్కరణలో చింతకాయల చిట్టిబాబు, చావా నరసింహారావు, డేవిడ్ రాజు, ఆదిరాల జయప్రభ తదితరులు పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో మురుగు కాలువల పూడికతీత

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో ధనలక్ష్మి కాలనీ దగ్గర నుండి మంగళవారం జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలవలను పూడికతీత కార్యక్రమాలను సర్పంచ్ తుళ్ళి మళ్లీ రాజకుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్ ప్రారంభించారు. ధనలక్ష్మి కాలనీ వద్ద రోడ్డుకు ఇరువైపులా పెంటకుప్పలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి.దీని నివారణకు రోడ్డు చెత్తను కాలువల కూడికను తీసి ట్రాక్టర్లకు లోడ్ చేసి బయటకు తరలిస్తున్నారు.గోగినేని శ్రీనివాసరావు పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు రోడ్డు పక్కన ఉన్న గడ్డిని పిచ్చి మొక్కలను సైతం డోజర్ తో తొలగిస్తున్నారు సుమారు కిలోమీటర్ దూరం రోడ్డుకు ఇరువైపులా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను నిర్వహించారు. ముద్దులమ్మ తల్లి రోడ్డుకు వెళ్లి బైపాస్ రోడ్డు కు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం కూడా బుధవారం చేపడుతామని అమర్నాథ్ తెలిపారు

ప్రభుత్వ పథకాలపై అవగాహనుండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వీధి వ్యాపారులందరూ ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన,చైతన్యం కలిగి ఉండాలని యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పిడుగు రవీంద్రబాబు సూచించారు.మంగళవారం వైయస్సార్ కాలనీ జక్కంపూడిలో వీధి-చిరు వ్యాపారులు,పాత బట్టలు వ్యాపారం నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి,చిరు వ్యాపారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తూ వారిని ప్రోత్సహిస్తుందన్నారు.అలాగే తక్కువ రాయితీగల వడ్డీతో స్థానిక బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం అందిస్తుంది,అందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని

సూచించారు. మొదటగా రూ.10,000,అనంతరం రూ.20000 ఆ తర్వాత రూ.50,000 వరకు రుణ సౌకర్యం ఉన్నదని తెలిపారు. ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా సమన్వయకర్త అరవ రమేష్ మాట్లాడుతూ వలస వెళ్ళట అనేది మానవులందరి హక్కు అన్నారు.ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు ఆ కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకుని స్థానికంగా ఉన్న పాఠశాలలో పిల్లలను తప్పకుండా చదువుకునేట్లు చేయాలన్నారు.బాల్య వివాహాలు చేయకూడదన్నారు.బాలలు చదువుతోనే అభివృద్ధి చెందుతారని దాంతో సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్షులు పి రత్నం, బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ సెక్రెటరీ కె.ప్రకాష్ కుమార్,ప్రవీణ్,చంద్రశేఖర్ కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో యాదవ్ లకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రాతిపదికన టికెట్ల ఇవ్వాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు 20 శాతం ఉన్నామని ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంక్ గానే వాడుకుంటున్నాయని అవేదన వ్యక్తం చేశారు.మరోసారి మోసపోవటానికి సిద్దంగా లేమని తమకు టిక్కెట్లు కేటాయించకపోతే ఓటు ద్వారా ఆ రాజకీయ పార్టీలకు బుద్ధి చెపుతామన్నారు.తమకు సముచిత స్థానం కల్పించిన పార్టీలకు మాత్రమే తమ మద్దతు ఉంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని రానున్న బడ్జెట్‌లో 10 వేల కోట్లు కేటాయించాలనీ డిమాండ్ చేశారు.యాదవ్‌లు బి-డిలో ఉండటం వలన అనేక రకాలుగా నష్టపోతున్నామని ముఖ్యంగా విద్యా అవకాశాలు లేక యువతకు అన్యాయం జరుగుతుందని తక్షణం తమను బిసి-ఎ లో చేర్చాలన్నారు. తమ డిమాండ్ లు పరిష్కారం కోరుతూ గుంటూరు-కృష్ణా జిల్లాలలో బారీ బహిరంగ సభలు నిర్వహించాలని వాటి తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోరాడ శేషుబాబు యాదవ్,లొడగల సురేష్ యాదవ్,జొన్నలగడ్డ శ్రీనివాసరావు,పీతల జగదీష్,బొమ్మిడి మణికంఠ,కిలాని దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

శాలివాహనుల సంక్షేమానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : శాలివాహను(కుమ్మరి)లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారిని అభివృద్ధి వైపుకు నడిపించేలా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. రాష్ట్ర కుమ్మరి సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం.పురుషోత్తం, కమిటీ సభ్యులు మంగళవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో

శాలివాహన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానన్నారు. శాలివాహనులకు సమాజంలో సముచిత స్థానం కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. పురుషోత్తం మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ శాలివాహన పెడరేషన్‌ను, ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు జిల్లాల్లో జిల్లా స్థాయి శాలివాహన సంక్షేమ సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఏడూ మార్చి 13వ తేదిన ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ఉత్తర్వులిచ్చారన్నారు.టీటీడీలో ప్లాస్టిక్ వాడక నిషేదం అమలుల్లో ఉన్నందున ప్రత్యామ్నాయంగా పర్యావరణ అనుకూల మట్టి కప్పులను వినియోగించేలా చర్యలు తీసుకోవడం ద్వారా శాలివాహనులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. శాలివాహనుల వర్గాల ఇనామ్ భూములను వారికే వర్తించేలా ఉత్తర్వులు ఇవ్వడం ఆయా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. జిల్లా స్థాయిలో శాలివాహన జిల్లా సంక్షేమ సంఘానికి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ఎస్పీ, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్, జిల్లా గ్రామీణాభివృద్ధి పీడీ, డీపీవో, డీబీసీఎస్‌సీఎస్ లిమిటెడ్ ఈడీ, మున్సిపల్ కమీషనర్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన జిల్లా సంక్షేమ సంఘం సభ్యులు పీ.చెన్నయ్య, టీ.దుర్గాప్రసాద్, ఆర్.కృష్ణయ్యలు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనతో పంటలకు రక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టి పంటలను కాపాడుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. సమగ్ర ఎలుకల యాజమాన్యంలో భాగంగా సామూహిక ఎలుకల నివారణపై అవగాహన పోస్టర్, కర పత్రాలను

మంగళవారం కలెక్టర్ స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్షా 32 వేల 250ఎకరాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకోసం 509 కేజీల బ్రొమోడయోలిన్ మందును సరఫరా చేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సామూహిక ఎలుకల నివారణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట వేసింది మొదలు కోత వరకు ఎలుకలు వరి పంటపై దాడి చేసి నష్టం కలిగిస్తాయన్నారు. వరి పైరులో వివిధ దశల్లో ఎలుకలు కలుగ చేసే నష్టంపై రైతులకు వ్యవసాయ శాఖాధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎలుకల నిర్మూలన చేపట్టడం ద్వారా పంట దిగుబడిని పెంచుకోవచ్చన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఎలుకలు పాడు చేయడం వల్ల పంట నష్టం జరిగి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ద్వారా ఎకరాకు సుమారు 10 బస్తాల దిగుబడిని రక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి డా.నాగమణెమ్మ, సహాయ సంచాలకులు అనితాబాను, వెంకటేశ్వరరావు, కెనడి, ఏవో ఊర్మిళ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న ఐకానిక్ పార్కు

నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లోని ఐకానిక్ పార్కు ప్రారంభానికి సిద్ధమవుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జసింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లోని జరుగుతున్న ఐకానిక్ పార్కు అభివృద్ధి పనులను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐకానిక్ పార్కులో ప్రహరీ గోడ నిర్మాణ పనులు, పార్కు ఆవరణలో చేపట్టిన పౌండేషన్ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధితో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు వీఎంసీ ప్రణాళిక బద్ధంగా పార్కులను అభివృద్ధి చేస్తోందని, శివారుప్రాంత వాసులకు అందుబాటులో అజిత్‌సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లోని ఐకానిక్ పార్కు అభివృద్ధి చేస్తోందని, ఐకానిక్ ప్లాజా పార్కుల్లో ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్, ఫాస్ట్ ట్రాక్స్‌లను ఏర్పాటు, అజిత్ సింగ్ నగర్‌లోని ఎక్సెల్ ప్లాంట్‌లో మొత్తం 9 ఎకరాల స్థలంలో 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.10 కోట్లతో ఈ పార్కు నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ పార్కులో చిన్నారులకు అన్ని రకాల ఆటపరికరాలతో పాటు పెద్దలకు స్పోర్ట్స్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాడ్మింటన్, వాలీబాల్ తోపాటు జిమ్, ఫాస్ట్ ట్రాక్తోపాటు, పార్కుకు వచ్చేవారికి ఆహ్లాదకరంగా ఉండేలా ఆకర్షణీయంగా గ్రీనరీ, రాత్రివేళల్లో మరింత ఆకర్షణీయంగా ఉండే లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఏఎస్ఎన్.ప్రసాద్, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పై సమీక్ష

విశాలాంధ్ర-పెడన : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై పెడన మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కటకం నాగ కుమారి ప్రసాద్ మంగళవారం ఆమె చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరవ తేదీన పైడమ్మ తల్లి గుడి దగ్గరలో ఉన్న డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లో

జరగబోవు మెడికల్ క్యాంపు లో భాగంగా ముందస్తు కార్యాచరణ నిమిత్తం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. సాయి ప్రీతి, డి ఈ ఓ సాయి, ల్యాబ్ టెక్నీషియన్ గోపికృష్ణ, సచివాలయ ఏఎన్ఎంలు, మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర, సీనియర్ అసిస్టెంట్ కే డి ఎస్ సుందరం, మున్సిపల్ ఏ.ఈ, రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ పెద్దిరాజులు తదితరులుపాల్గొన్నారు

మోదీ ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా బ్లాక్ డే..

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మో డీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్ డే కార్యక్రమం పెనుగంచిప్రోలు లో నిర్వహించిన కార్మిక రైతు సంఘాల నాయకులు. రైతు కార్మిక సంఘాల పిలుపు మేరకు బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని పెనుగంచిప్రోలు లో నిర్వహించారు. రైతు కార్మిక సంఘాల మండల కౌలు రైతుల సంఘం కార్యదర్శి వల్లబుదాసు.గురవయ్య ,

సిఐటియు మండల కార్యదర్శి దారా.నాగేశ్వరావు మాట్లాడుతూ. 2021 అక్టోబర్ 3న ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని లకింపూర్ ఖేరిలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులను కార్లతో తొక్కించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు నలుగురు రైతు ఉద్యమకారులను అత్యంత దారుణంగా, హత్య చేయడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని దేశవ్యాప్తంగా రైతాంగం ముక్తకంఠంతో డిమాండ్ చేసినా కేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మారణకాండకు కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా ను, బిజెపి గుండాలను శిక్షించకుండా వదిలేయడం దుర్మార్గమన్నారు. ఢిల్లీ రైతాంగం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం వెంటనే తీసుకురావాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా లకింపూర్ ఖేరి మారణకాండ కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి పదవి నుండి తొలగించాలని, అతని కుమారుడను, బిజెపి గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచెపు గోపి, వేముల వీరబాబు, బండారు నాగరాజు, వేములకొండ వెంకట్రావు, దామాల సుధాకర్ ,కోట ఏడుకొండలు, తొట్టెంపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం నాడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ,వెంటనే నారా చంద్రబాబునాయుడు ని విడుదల చేయాలని"బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 21 వ రోజుకు

చేరుకున్నాయి. కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న తెలుగుదేశం యువనేతలకు జనసేన మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి దండలను వేసి దీక్షను ప్రారంభించి వారి దీక్షకు సంఘీభావం తెలియజేసిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యరాష్ట్రంలో హింసాత్మక పరిపాలన కొనసాగుతోంది చంద్రబాబు నాయుడు గారు,లోకేష్ గార్లను అరెస్ట్ చేస్తే టీడీపీ శ్రేణులు భయభ్రాంతులకు గురవుతారని వైసిపి పార్టీ వారు కుతంత్రాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారు చంద్రబాబు నాయుడు గారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను కుట్రపూరితంగా తొలగిస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలి పరిపాలన చేయడం చేతగాక జగన్మోహన్ రెడ్డి చతికిల పడ్డాడు:అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు గడిచిన నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచుకున్నారు చంద్రబాబు నాయుడు ని జైల్లో పెట్టి వైసీపీ పొందేది తాత్కాలిక ఆనందమే ఎలాగూ ఓడిపోతున్నాం టీడీపీపై బురదజల్లి పోవాలన్నది వైసీపీ యోచన సత్యమేవ జయతే"ధర్మ పోరాటంలో న్యాయమే గెలుస్తుంది.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర అవనిగడ్డ : గత సంవత్సరం ఉత్తర ప్రదేశ్‌లోని లక్కీంచేరీ ప్రాంతంలో ఆందోళన చేస్తున్న రైతులపైకి ఓ మంత్రి కుమారుడు వాహనం నడిపి కొందరు రైతులు, జర్నలిస్ట్ మరణానికి కారణం అయిన సంఘటనలో బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసన తెలియచేశారు. మంగళవారం ఆల్ ఇండియా సిఐటియు పిలుపు మేరకు అవనిగడ్డలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆనాటి సంఘటనకు బాధ్యులైన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మానవహారం వంతెన సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, సిఐటియు మండల కార్యదర్శి ఎన్ అర్జునరావు, అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, సుశీల, ఎం. వాణీ, కాశీహంస లతో పాటు పెద్ద ఎత్తున అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయి మాటలు

విశాలాంధ్ర అవనిగడ్డ : రాష్ట్ర ప్రజల విశ్వాసం కోల్పోయిన వారి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు అన్నారు. మంగళవారం తన నివాసంలో శేషుబాబు విలేకరులతో మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన అధికార పార్టీ వారి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. 2018 లో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజలకు, ఉద్యోగస్థులకు అమలుకానీ వాగ్ధానాలు చేసి ఏ ఒక్కటి అమలు చేయలేక ఎన్నికలు రానున్న దుష్ట్యా అభద్రత భావంతో మతి భ్రమించి ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి కటికల వసంతం, తుంగల నరేష్, పప్పుశెట్టి శ్రీను, తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనేయులతో పాటు మాదివాడ కుటుంబ రావు లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.